నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

శుక్రవారం 3 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 3, 2023

VIKARABAD

పేజీలు : 12
PAGES



సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకుడు దేశమళ్ల ఆంజనేయులు, చిత్రంలో ఎంపీ రంజిత్‌రెడ్డి తదితరులు..

## సొంత గూటికి దేశమళ్ల

### సీఎం కేసీఆర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరిన కాంగ్రెస్ నేత దేశమళ్ల ఆంజనేయులు

షాబాద్, నవంబర్ 2: చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఉద్యమ నేత దేశమళ్ల ఆంజనేయులు గురువారం సొంత గూటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రగతిభవన్‌కు ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డితో కలిసి వెళ్లి సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. 2001నుంచి పార్టీ అధినేత కేసీఆర్ వెంట తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఆయన 2018లో కాంగ్రెస్‌లో చేరారు. ఆ పార్టీలో తగిన గుర్తింపు లభించకపోవడంతో తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం పనిచేయాలని, పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని సీఎం తనతో చెప్పినట్లు ఆంజనేయులు తెలిపారు.

# మన బడి.. వసతుల ఒడి..





- ఫలితాన్నిస్తున్న మన ఊరు-మన బడి కార్యక్రమం
- కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- అందుబాటులోకి నాణ్యమైన విద్య, మౌలిక వసతులు
- వికారాబాద్ జిల్లాలో తొలి విడుతలో 371 స్కూళ్లలో పనులు
- 41 బడుల్లో పూర్తయిన పనులు.. ప్రారంభం

సెంటర్ స్ప్రెడ్‌లో..

**'మన ఊరు-మన బడి'తో** ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోతున్నాయి. జిల్లావ్యాప్తంగా చాలాచోట్ల పనులు పూర్తి కాగా, కొన్ని స్కూళ్లలో వివిధ దశల్లో పనులు సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగా ఇంగ్లిష్ మీడియంలో బోధనను ప్రవేశపెట్టడంతోపాటు భవనాలకు మరమ్మతులు, అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్ల నిర్మాణం, పెయింటింగ్, ప్రహరీలు, తాగునీరు, ఫర్నిచర్, మరుగుదొడ్లు వంటి వసతులు కల్పిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా మొదటి విడుతలో 371 స్కూళ్లను ఎంపిక చేసిన సర్కార్ రూ.144 కోట్ల నిధులను విడుదల చేసింది. ఇప్పటివరకు 41 స్కూళ్లలో పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేగా, మిగతా స్కూళ్లలో 50 శాతానికిపైగా పనులు పూర్తయ్యాయి.

-వికారాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ)



### పాఠశాలలో అన్ని సౌకర్యాలు సమకూరినై

శివారెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలను సర్కారు మన ఊరు–మన బడి కార్యక్రమం కింద ఎంపిక చేసి నిధులు కేటాయించడంతో పాఠశాల రూపురేఖలు మారిపోయాయి. పాఠశాలకు వచ్చే విద్యార్థుల హాజరు శాతం పెరిగింది. ఉపాధ్యాయులతో విద్యార్థులకు మంచి బోధన అందుతున్నది. ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. పిల్లలు కూడా బాగా చదువుతున్నారు.

**- నర్సింహులు ,శివారెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు**



డిజిటల్ విధానంలో బోధిస్తున్న ఉపాధ్యాయుడు





- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 10వ తేదీవరకు నామినేషన్ల స్వీకరణ
- నామినేషన్ దాఖలుకు ముహూర్తం చూసుకుంటున్న అభ్యర్థులు

# నేటి నుంచి నామినేషన్ల పర్వం

ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల పర్వం శుక్రవారం నుంచి షురూ కానున్నది. జిల్లాలోని అన్నీ నియోజకవర్గాల్లో నామినేషన్ల స్వీకరణకు అధికారులు అన్నీ ఏర్పాట్లు చేశారు. నామినేషన్ల ఈనెల 10 వరకు కొనసాగనుండగా.. అభ్యర్థులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని, వాహనాలను అంతకుమించి లోపలికి తీసుకురాకూడదని పేర్కొన్నారు. దరఖాస్తు సమయంలో ఐదుగురికి మాత్రమే లోనికి ప్రవేశముంటుందని, సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరించనున్నారు. మరోవైపు ఆయా పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ముహూర్తాలను చూసుకుంటున్నారు.

-వికారాబాద్, నవంబర్ 2(నమస్తే తెలంగాణ)

6

# ఊరూరా.. ఉవ్వెత్తున

- ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు..
- హారుతులిచ్చి స్వాగతం పలుకుతున్న జనం
- గులాబీ పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు

లోపలి పేజీల్లో..



కస్తూర్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి